# డల్లాస్‌లో 'తెలుగు వెన్నెల'



ఇండియానా పోలీస్: తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వారి తెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో డల్లాస్‌లో 21వ 'నెల నెల తెలుగు వెన్నెల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ప్రముఖ పాత్రికేయ రచయిత నరిశెట్టి ఇన్నయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఉగాది కవితా గానం, స్వీయ రచనలు, పద్య పఠనాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తానా తదుపరి అధ్యక్షులు తోటకూర ప్రసాద్, తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ అధ్యక్షులు శ్రీధర్ కొర్సపాటి, రావు కల్వల, అనంత్ మల్లవరపు, రమణ జువ్వాది, జి. నరసింహమూర్తి, చంద్రకన్నెగంటి తదితరులు పాల్గొన్నారు.

